# ప్రజాపక్షం

www.prajapaksham.in

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

ఆదివారం | 05 | ఏప్రిల్ | 2026 పేజీలు : 7


## ఏప్రిల్ 30 వరకు సాగర్ నీటిని విడుదల చేయండి



6లో

# ఆహార వ్యాపారంపై.. గ్యాస్ దెబ్బ..!

సరఫరా లేని వాణిజ్య గ్యాస్‌బండలు





-మూతపడుతున్న చిన్న చిన్న హోటళ్లు.. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు

-సంక్షోభంలో స్టార్ హోటళ్లు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఇరాన్, అమెరికాల మధ్య యుద్ధ ప్రభావం ప్రజలపై పడుతుంది. క్రమేపి ధరలు పెరగడంతో పాటు ఇతరత్రా నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడుతుంది. ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లు ఇప్పుడు యుద్ధం కారణంగా విపరీతమైన గ్యాస్ కొరత ఏర్పడింది. గృహ వినియోగ గ్యాస్ సిలెండర్ల కొరతతో పాటు వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్‌బండలు దొరకకపోవడంతో ఆహార వ్యాపారంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒక్క ఖమ్మం నగరంలోనే ప్రతి రోజు రూ. 50 లక్షల నుంచి రూ.70 లక్షల

మిగతా 2లో..

## సారూ.. అధ్యక్షుడి నియామకమెన్నడో..!?

-కాంగ్రెస్ మండల అధ్యక్షుని కోసం కార్యకర్తలు ఎదురుచూపు

-దృష్టిసారించని అధిష్టానం

సెంటర్‌స్ప్రెడ్

## ఖమ్మంలో రన్ ఫర్ జీసెస్

-ప్రపంచ శాంతి ర్యాలీ



3లో

# కోతలు మొదలు.. కొనుగోళ్లు ఎన్నడో..?

ఏడు కేంద్రాలు ప్రారంభం.. కాంటాలు నిల్



**ప్రజాపక్షం/చింతకాని :** జిల్లాలో గతేడాది కురిసిన భారీ వర్షాలతో చెరువుల్లో , బోరు బావుల్లో పుష్కలంగా నీరుండటంతో రైతులు యాసంగిలో ఖమ్మం జిల్లాలో 1,85,000 ఎకరాల్లో మొక్కజొన్న పంటను విస్తారంగా సాగు చేశారు. ముఖ్యంగా బోనకల్, చింతకాని, కొణిజర్ల మండలాల్లో పెద్ద ఎత్తున సాగు చేశారు. పంట కోతలు మొదలైనా ప్రభుత్వం ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల ఊసెత్తడం లేదు.

### విక్రయానికి సిద్ధం...

జిల్లాలోని చింతకాని, బోనకల్, కొణిజర్ల తదితర మండలాల్లో మొక్కజొన్న పంట కోతలు మొదలయ్యాయి.ఈ మండలాల్లో ఇప్పటికే 30శాతం మొక్కజొన్న పంట కోతలు పూర్తయ్యాయి. రైతుల చేతిలోకి పంట రావడం మొదలవడంతో నేడు రూ1,800/ కు దళారులు కొనుగోలు చేస్తున్నారు..

మిగతా 2లో..

# ఆహార వ్యాపారంపై గ్యాస్ దెబ్బ..!





(మొదటిపేజీ తరువాయి)

ఆహార వ్యాపారం జరుగుతుంది. స్టార్ హోటళ్ల మొదలు చిన్న చిన్న హోటళ్లు, టీ స్టాల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్స్ గ్యాస్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. వాణిజ్య గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్‌ను వినియోగిస్తున్నారని మరో పక్క అధికారులు పెద్ద ఎత్తున దాడులు చేస్తున్నారు. దీనితో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు చిన్న చిన్న హోటళ్లు మూసి వేస్తుండగా స్టార్ హోటళ్లు సైతం తీవ్ర గ్యాస్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. యుద్ధానికి ముందు వివిధ గ్యాస్ కంపెనీలు ఇంటింటికి తిరిగి గ్యాస్‌ను సరఫరా చేసేవి. ఇందుకు పూర్తి విరుద్ధంగా ప్రస్తుత పరిస్థితి ఉంది. ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకుంటేనే గ్యాస్‌ను సరఫరా చేస్తామని గ్యాస్ డీలర్లు చెబుతున్నారు. ఎంత ప్రయత్నించినా గ్యాస్ ఆన్‌లైన్ ద్వారా బుక్ కావడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. ఒక్కొక్కసారి ఆన్‌లైన్‌లో స్పందన వచ్చినప్పటికీ డెలివరీ డేట్ సరిగ్గా ఉండడం లేదని వారం నుంచి 10 రోజులు పడుతుందని వినియోగదారులు వాపోతున్నారు. ఇంటింటికి తిరిగి గ్యాస్ సరఫరా చేయడంతో చాలా మంది గ్యాస్ వినియోగదారులు తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకుని పాస్‌పుస్తకాలు తీసుకోలేదు. తీసుకోవాల్సిన అవసరం కూడా రాలేదు. ఇంటి వద్దనే డబ్బులు చెల్లిస్తే గ్యాస్ సరఫరా చేయగా ఇప్పుడు ఆన్‌లైన్‌లో బుక్ చేయాలి అన్న నియమంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాణిజ్య అవసరాలకు సంబంధించి కోరిన వెంటనే గ్యాస్ సరఫరా చేసేవారు. ఇప్పుడు గ్యాస్ కొరత ఏర్పడడంతో వాణిజ్య బండల సరఫరాలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఒక చిరు హోటల్ యజమాని మాట్లాడుతూ తనకు నాలుగు రోజులకు ఒక గ్యాస్ బండ సరిపోతుందని కానీ 15 రోజులుగా వాణిజ్య గ్యాస్ సరఫరా లేకపోవడంతో గడిచిన వారం రోజుల నుంచి హోటల్ మూసివేశానని తెలిపారు. ఖమ్మం నగరంలో చాలా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు మూతపడ్డాయి. చిన్న చిన్న హోటళ్లు కూడా మూతపడే దిశలో ఉండగా కొన్ని ఇప్పటికే మూసివేశారు. కొందరు మళ్లీ కట్టెల పొయ్యిలు ప్రారంభించారు. వ్యాపారాన్ని కాదంటే జీవనోపాధిని కోల్పోతామన్న ఆలోచనతో కట్టెల పొయ్యిలు ప్రారంభించి ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారు. హోటళ్ల మూత కేవలం వ్యాపారికి సంబంధించిందే కాకుండా ఆహార వ్యాపారంపై ఆధారపడి జీవించే పలువురు కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆహార వ్యాపారంపై ఆధారపడి ఒక ఖమ్మం జిల్లాలోనే 50వేల మంది జీవిస్తున్నారు. ఒక్కొక్కరుగా ఉపాధి కోల్పోతున్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వాణిజ్య గ్యాస్ కొరత లేకుండా సరఫరా చేయాలని ఆహార వ్యాపారులు కోరుతున్నారు. ఈ విషయమై అధికారులను సంప్రదించగా సోమవారం నుంచి పూర్తి స్థాయిలో వాణిజ్య గ్యాస్ అందుబాటులోకి రానుందని తెలిపారు. మొత్తంగా గ్యాస్ కొరతను నివారించి వ్యాపార వర్గాలకు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని కోరుతున్నారు.

# కోతలు మొదలు.. కొనుగోళ్లు ఎన్నడో..?



(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ పరంగా కొనుగోలు కేంద్రాల అరకొరగా ప్రారంభించినా నేటికి అవి తెరుచుకుని క్వింటా కొనుగోలు చేసిన పాపాన పోలేదని గత్యంరం లేక దళారులకు తక్కువ ధరకు అమ్మాల్సివస్తుందని రైతులు వాపోతున్నారు.

### కాలం కలిసొచ్చినా..

మూడేళ్ల నుంచి యాసంగిలో అన్నదాతలు ప్రకృతి వైపరిత్యాలకు నష్టపోతున్నారు. ఈ సారి కోత దశ వరకు వాతావరణం అనుకూలించింది. పంట ఏపుగా పెరగడంతో దిగుబడిపై గంపెడాశలు పెట్టుకున్నారు. దిగుబడి గణనీయంగా వచ్చే అవకాశం ఉంది. కాలం కలిసొచ్చినా పంటను కొనేవారు లేకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.

### షరతులతో కొనుగోళ్లు...

చింతకాని, మధిర, బోనకల్లు, వైరా, కొణిజర్ల , రఘునాధపాలెం , వేసూరు, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల్లో మొక్కజొన్న విస్తారంగా దిగుబడి రావడంతో ఎకరాకు 4050 క్వింటాళ్లు దిగుబడి వస్తుంది. అయితే ఎకరాకు 26.50 క్వింటాళ్లనే మార్క్‌ఫెడ్ ద్వారా కొనాలని సర్కార్ నిర్ణయించింది. తేమ శాతం 14 ఉంటే క్వింటాకు మద్దతు ధర రూ.2400 దక్కుతుంది.



### తక్షణమే జిల్లాలోని కొనుగోలు కేంద్రాలన్నీ ప్రారంభించాలి : కొండపర్తి గోవిందరావు (ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి)

జిల్లాలో రైతులు 1,85,000 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారు.దళారులు రోజు రోజుకు ధర తగ్గించి రైతులను మోసం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే మార్క్‌ఫెడ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసి కొనుగోళ్ళు ప్రారంభించి రైతులకు మద్దతు ధర కల్పించాలి.



### దళారులు రూ.1800కే అడుగుతున్నారు : దొబ్బల నర్సింహారావు (రైతు రాఘవాపురం)

పంట చేతికొచ్చి వారం రోజుల నుంచి కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నాం . దళారులు రూ.1800 కే అడుతున్నారు. ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభిస్తే రైతులకు న్యాయం జరుగుతుంది.చింతకాని సహకార సంఘం పరిధిలో గతంలో లాగా సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే రైతులకు న్యాయం జరుగుతుంది.



### నిబంధనలు సడలించి మొక్కజొన్నలన్నీ కొనాలి : అబ్బూరి మహేష్ (రైతు రాఘవాపురం)

ఆరెకరాలు కౌలుకు తీసుకుని యాసంగిలో మొక్కజొన్న సాగుచేశాను. దిగుబడి ఎకరాకు 40క్వింటాళ్ళు వస్తాయి. ప్రభుత్వం 26.50 క్వింటాళ్ళు కొనుగోలు చేస్తే మిగతావి ఎక్కడ అమ్మాలో అర్దం కావడం లేదు. నిబంధనలు సడలించి రైతులు పండించిన మొక్కజొన్నలన్నీ కొనుగోలు చేయాలి.

### కొనుగోళ్లు ప్రారంభిస్తున్నాం : శ్యాంకుమార్, జిల్లా మేనేజర్, మార్క్‌ఫెడ్.

జిల్లాలో మొక్కజొన్న పంట కోతలు మొదలయ్యాయి. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాపతంగా 7 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాం. సోమవారం నుంచి కొనుగోళ్లు మొదలు పెడుతున్నాం. త్వరలోనే ప్రభుత్వ అనుమతులు రాగానే మిగతా కేంద్రాలు ప్రారంభిస్తాం. మొక్కజొన్న మద్దతు ధర క్వింటాకు రూ.2,400 ఉంది. రైతులు పంటను ధళారులకు మద్దతు ధర కంటే తక్కువకు అమ్మి నష్ట పోవద్దు.

## టియుడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షునిగా ఆర్‌కె



ప్రజాపక్షం/ ఖమ్మం : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నానబాల రామకృష్ణ (ఆర్‌కె) ఎన్నికయ్యారు. శనివారం ఖమ్మం నగరంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా నానబాల రామకృష్ణ, కార్యదర్శిగా అర్వపల్లి నగేష్, కోశాధికారిగా వేములకొండ రమేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## గొల్లపూడి పులిగొండ లక్ష్మీనరసింహస్వామి దివ్య ఆడియో ఆవిష్కరణ



ప్రజాపక్షం/వైరా: వైరా మండలం గొల్లపూడి శ్రీపులిగొండ లక్ష్మీనరసింహస్వామి దివ్య మహిమలను చాటి చెప్పే భక్తి గీతం(ఆడియోగ) శనివారం ఘనంగా ఆవిష్కృతమైంది. స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన స్వాతి నక్షత్రం సందర్భాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో భక్తజనుల సమక్షంలో ఈ పాటను విడుదల చేశారు. ఆడియో ఆవిష్కరణ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పులిగొండ క్షేత్ర మహాత్యాన్ని ఆ నరసింహుని అనంతమైన కరుణా విశేషాలను భావితరాలకు, భక్తులకు చేరవేయాలనే సంకల్పంతో ఈ దివ్య గీతాన్ని రూపొందించినట్లు తెలిపారు.

## గన్నవరం ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంకి సంపూర్ణ సహకారమందిస్తాం

ప్రజాపక్షం/వైరా: వైరా మండలం గన్నవరం గ్రామంలోని ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.లతకి వైరా ఎంఆర్‌సి తరపున సంపూర్ణ అవకాశం అందిస్తామని వైరా ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. వైరా మండల కేంద్రంలోని విద్యాశాఖ ఎంఆర్‌సిలో ఎంఈవెఫ్ బృందానికి వైరా ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు తెలియజేశారు. హెడ్మాస్టర్ పి.లత క్రమశిక్షణతో, అంకిత భావంతో విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషిచేయడం అభినందనీయమని ఎంఈవో తెలిపారు. గన్యనవరం పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్న హెడ్మాస్టర్ లతకి తాము సంపూర్ణ సమకారం అందిస్తామని ఎంఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా నాయకులు కొత్తపల్లి గురుప్రసాద్, మడుపల్లి బాబు, తేళ్ళపుట్ట జమలయ్య,చెరుకుపల్లి వెంకయ్య, మేళ్ళ చెరువు బాబు, కారుమంచి దయాకర్, సిహెచ్.ఐజక్, పొట్టపింజర రాము తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నీటితో ఇబ్బందులు..!

### - పరిష్కారం కోరుతూ మున్సిపాలిటీకి వినతి



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక వెంకటసుధానగర్‌కు చెందిన ఓ ఇంటివారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి ఓ ఇంటి నుంచి రోడ్డుపైకి వస్తున్న మురుగు నీరుతో దుర్వాసన, దోమలు విస్తరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపాలిటీకి సదరు బాధితుడు సురేష్ వినతి పత్రాన్ని అందజేశాడు. ఇందులో వేస్ట్‌వాటర్ నిల్వ ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతన్నాం అని పేర్కొన్నాడు. ఇప్పటికే కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఏర్పడిందని వాపోయాడు. ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ఉపశమనం కల్పించాలని కోరాడు. అలాగే సబంధిత విషయాన్ని కౌన్సిలర్ దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపించాడు. దీనిపై కౌన్సిలర్ వెంపటి ఉమావెంకన్నను వివరణ కోరగా..అది సంబంధిత ఇళ్ల మధ్య వ్యక్తిగత సమస్యగా ఉన్నప్పటికీ పరిష్కారానికి చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందన్నారు.

# కొట్లాడి తెచ్చుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం



**ప్రజాపక్షం/కొణిజర్ల :** కొట్లాడి తెచ్చుకున్న ఉపాధిహామి చట్టాన్ని బిజేపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఇలాంటి చర్యలు మానుకోవాలని సిపి ఐ జాతీయసమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. మండల పరిదిలోని చిన్నమునగాలలో శనివారం సిపిఐ సీనియర్ నాయకులు పాపగంటి గురువయ్య సంస్మరణసభలో బాగం హేమంతురావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వామపక్ష కమ్యూనిస్టుపార్టీలు పార్లమెంట్ సభ్యులు భాగ స్వామ్యులుగా ఉండి యుపిఏ ప్రభుత్వంలో పోరాడి వ్యవసాయ కార్మి కులకు అవసరమైన గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని తీసుకువస్తే దానిని ఎత్తివేసేందుకు కేంద్రప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. దీంతోపాటు అనేక సంవత్సరాలుగా పోడు సాగుచేసుకుంటున్న గిరిజ నులకు అటవీ హక్కుల చట్టాన్ని, సమాచార హక్కుచట్టాన్ని తీసుకురా వడం జరిగిందని అన్నారు. బిజేపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తు, ప్రజలకు ఉపయోగపడే చట్టాలను రద్దుచేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. తెలంగాణలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దా నాలను అమలుచేయడంలో విఫలమైందని విమర్శించారు. సాగర్ జలా లను ఏప్రియల్ చివరివరకు విడుదల చేసి పంటలను కాపాడాలని పేర్కొన్నారు. మొక్కజొన్నలను ఎటువంటి నిబంధనలు లేకుండా రైతుల దగ్గర ఉన్నవి మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పాప గంటి గురవయ్య తన జీవితం అంతా ఎర్రజెండా నీడలో ఉన్నాడని కొని యాడారు. మండలంలో పేదప్రజల సమస్యల పరిష్కారానికి, ఇండ్ల స్థలాలు ఇప్పించడానికి కమ్యూనిస్టుపార్టీ పోరాటంలో ముందవరుసలో ఉన్నదని స్పష్టంచేశారు. ఈ సంతాపసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ జెడ్పీటిసి యర్రా బాబు, సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మనిగె కోటేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు పాపగంటి సుదర్శన్, అచ్చన శ్రీను, పెద్దమున గాల గ్రామ ఉపసర్పంచ్ సుంకర రాధాకృష్ణ, శాఖ క్యాదర్శి తలారి కృష్ణ, పరిటాల భద్రయ్య, నారాయణ; రాజేష్, సంసోన్ కరుణాకర్, చిన్నము నగాల గ్రామ సర్పంచ్ పూనాటి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో రన్ ఫర్ జీసెస్

## -ప్రపంచ శాంతి ర్యాలీ

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలో రన్ ఫర్ జీసెస్ ప్రపంచ శాంతి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. శనివారం రన్ ఫర్ జీసెస్ ప్రపంచ శాంతి ర్యాలీని కో ఆర్డినేటర్ చల్లగుండ్ల రమేష్‌బాబు, ఆహ్వాన కమిటీ సభ్యులు పి. జేకర్యా, సత్యం ఆధ్వర్యంలో నిర్వహిం చారు. పెవిలియన్ మైదానం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి దయాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ప్రపంచ శాంతి కోసం ఏసుక్రీస్తు ఇచ్చే మన దేశానికి కావాలని కోరుతూ క్రైస్తవులు ర్యాలీ నిర్వహించడం అభి నందనీయమన్నారు. వారికి ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. ఆర్‌సిఎం బిషప్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మాన వాళికి ఏసు మాత్రమే శాంతి అని మానవులంతా శాంతిని కోరుతూ కలి సిమెలిసి ఉండాలన్నారు. ఈ ర్యాలీలో ఖమ్మం నగరంతో పాటు రఘు నాథపాలెం, పాలేరు నియోజక వర్గం ఖమ్మం రూరల్ నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పెవిలియన్ మైదానం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జెడ్పి సెంటర్, ఎన్‌టిఆర్ సర్కిల్, కళాశాల మైదానం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో పల్లా రాజశేఖర్, బొమ్మెర రామ్మూర్తి, ఆర్



సిఎం చర్చి జనరల్ సెక్రటరీ పాదర్ శౌరి, ఏర్పుల ప్రభాకర్‌రావు, కొమ్ము బాబురావు, సంజీవరావు, రమేష్ పాల్, నేలాల బాలస్వామి, బివి రత్నం, సామ్యూల్ పిన్ని, చిన్ని డేవిడ్, జీవరత్నం, సుందర్‌రావు, సంతోష్‌కుమార్, అబ్రహం, ఐజాక్, విజయ్, ప్రసాద్, యోహన్, సురేష్, రవికిరణ్, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు నిరంతరం కృషి చేయాలి

## - మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత

**ప్రజాపక్షం/ మధిర :** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత అన్నారు. శనివారం మధిర మున్సిపాలిటీ 4వ వార్డు ఇల్లందులపాడు, చెరుకుమల్లి వారి వీధిలో స్థానిక నేతలతో కలిసి విస్తృతంగా పర్యటించి ఆ ప్రాంత ప్రజలతో చైర్మన్ సుజాత ముఖాముఖి నిర్వహించారు. ఇల్లందులపాడులో కొన్ని చోట్ల డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో వరదల సమయంలో నీరు నిలిచి ఇళ్ళల్లోకి చేరుతుందని స్థానికులు తెలపడంతో ఈ ప్రాంతంలో డ్రైనేజి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డ్రైన్ వ్యవస్థను పరిశీలించడంతో పాటు డ్రైన్ పూడిక తీస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పనితీరును పర్యవేక్షించారు. అక్కడ కార్మికులతో మాట్లాడిన చైర్మన్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు



చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఎస్సై శివకృష్ణ, మేస్త్రి నరేష్, వార్డు ప్రజలు సత్యనారాయణ, షేక్.మదర్‌సాహెబ్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని మద్దులపల్లిమార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ సౌజన్యంతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి సమక్షంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు దండి రంగారావు, దండి శ్రీజ, గొడ్డుగొర్ల కృష్ణకుమారి, ఆరెంపులు సర్పంచ్ బండి సతీష్, డీఎంఓ అలీం, డీసీఓ గంగాధర్, మార్క్‌ఫెడ్ డీఎం సునీత, డీసీఎంఎస్ మేనేజర్ సందీప్, ఏఓ ఉమానగేష్, మార్కెట్ కార్యదర్శి ఆంజనేయులు, సొసైటీ సీఈఓ మహబూబ్‌అలీ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, రైతు సంఘం నాయకులు వెన్నం భాస్కర్, కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్, రంజిత్, గొడ్డుగొర్ల గురునారాయణ, మార్కెట్ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 19న తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ మోడల్ స్కూల్స్ 2026 27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశాలు, ఏడు నుండి పదవ తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ను ఏప్రిల్ 19న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి చైతన్యజైని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఏడు నుంచి 10 తరగతుల పరీక్ష మధ్యాహ్నం 12 నుంచి సా యంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి పుకార్లను నమ్మవద్దని సూచించారు. ఇటువంటి పుకార్లను గమనించినట్లయితే వెంటనే కలెక్టర్, పోలీస్ కమిషనర్, విద్యాశాఖాధికారులకు సమాచారం అందించాలని ఆమె తెలిపారు. టిజి మోడల్ స్కూల్ కారేపల్లి, జెడ్పిఎస్ఎస్ కారేపల్లి, టిజి మోడల్ స్కూల్ టేకులపల్లి కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు.

# నేడు బత్తినేని చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు

**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ఆదివారం బిపి, షుగర్ 67వ ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహ కులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపుకు ప్రజల ఆదరాభిమానలు పొందుతుందని, ఈ క్యాంపుకు ప్రముఖ జనరల్ వైద్యులు టి పవన్‌కుమార్, ప్రముఖ క్లినిక్ కార్డి యాలిజిస్ట్ కిరణ్‌కుమార్ గుదిగొండ, ఎస్ లావ ణ్యలు వైద్య సేవలు అందించున్నారన్నారు.




ఈక్యాంపులో డయాబెటిక్, కిడ్ని, సిరమ్ పరీక్షలు, బిపి ఇతర సాధారణ వ్యాధి పరీక్షలు నిర్వ హించి రూ.100కే నెలకు సరిపడా నాణ్యమైన మందులు పంపిణీ చేస్తారన్నారు. ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 12గంట వరకు నిర్వహించే ఈ క్యాంపును మండల ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# అన్నిదానాల్లో కన్నా అన్నదానం మిన్న

**ప్రజాపక్షం/ మధిర :** అన్ని దానాల్లో కల్లా అన్నదానం మిన్న అని పలువురు దాతలు అన్నారు. మధిర పట్టణంలోని వర్తకసం ఘంలో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వెంకటే శ్వరస్వామి ఆలయం నందు ప్రతి శని వారం అన్న గోవిందం కార్యక్రమంలో భాగంగా పలువురు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వేముల తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్విర్మాంగా నిర్వహిస్తున్నట్లు, అన్నదాన కార్య క్రమానికి సహకరిస్తున్న దాతలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాతలు కాలం వీరభద్రరావు, మునులూరి వెంకటసూర్య, విజయలక్ష్మి , ఆలయ కమిటీ సభ్యులు కపిలవాయి జగన్మోహన్‌రావు, వెచ్చా శ్రీనివాసరావు, చలువాది చిన్న కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మండల పరిధి లోని మహాదేవపురం గ్రామంలో శనివారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి.రవిచంద్ర శిబిరంలో పాల్గొన్న రోగులకు కంటి వైద్య పరీక్షలు చేశారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని రిఫర్ చేశారు. మహాదేవపురం సర్పంచ్ వాసి



రెడ్డి నాగేశ్వరరావు, పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్‌లు ఈ వైద్యశిబిరాన్ని ప్రారంభించగా, గ్రామం లోని ప్రజలు పాల్గొని కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కంటి వైద్యశిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ మేనేజర్ రామకృష్ణకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/ మధిర :** మధిర యూనియన్ బ్యాంక్ మేనేజర్ చిన్నాల రామకృష్ణను మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సింహారెడ్డి సమక్షంలో మధిర యూనియన్ బ్యాంక్ మేనేజర్ చిన్నాల రామకృష్ణ స్కేల్ 3 ప్రమోట్ అయిన సంద ర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ కలిసి



ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మధిర యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా చిన్నాల రామ కృష్ణ అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పల్లపోతు ప్రసాదరావు, చెరుకూరి కృష్ణారావు, చుక్కా రాంబాబు, చల్లా సత్యనారాయణ, గండూరి రాంబాబు, శీలం శ్రీనివాస్‌ఱెడ్డి, బూసా కోటేశ్వరరావు, రాము, భాస్కర్‌రావు, ఆదూరి అబ్రహాం, మహాంకాళి వెంకట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కారించాలి

### -10వ రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగింపు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం, ముఖ్యంగా 14వ వేతన ఒప్పందాన్ని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీతోనే చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కొనసాగిస్తున్న రిలే నిరాహార దీక్ష 10వ రోజుకు చేరింది. ఈ దీక్షలో చుక్కపల్లి సుభాస్కరరావు, వల్లంకొండ సత్యం, ధారావత్ రమేష్, దాసరి రాంబాబు, యారం రాజశేఖర్‌రెడ్డి, మనురి రామకృష్ణ, దాసరి ప్రశాంత్, కొమెరెల్లి సతీష్ పాల్గొన్నారు. దీక్షను కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ కో కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, షేక్ యాకూబ్ పాషా, బెల్లం నాగయ్యలు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జేఏసీ సభ్యులు మర్రి వెంకట్‌రెడ్డి, బత్తుల గోపాలరావు, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, అక్కని సర్వేశ్వరరావు, సూరిశెట్టి జగదీష్, కోడి శ్రీను, గుప్తా ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా దీక్షలో పాల్గొన్న కార్మికులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఎదురు దాడి తగదు

### - హామీలను నెరవేర్చాలి



**ప్రజాపక్షం/పాల్వంచ :** ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అసెంబ్లీ సాక్షిగా నిలదీసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి హరీష్‌రావులపై కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడి తగదని కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ పాల్వంచ పరిధి 6వ, డివిజన్ కార్పోరేటర్ కాలేరు సింధు తపస్వి హితవు పలికారు. కేటిఆర్, హరీష్‌రావుల దిష్టిబొమ్మలను దగ్ధం చేయటం దారుణమన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించలేక ప్రజల దృష్టిని మరల్చటానికి హరీష్‌రావు, కేటిఆర్‌లపై అనుచితంగా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. దీనితో కాంగ్రెస్ నాయకుల అసహనాన్ని బయటపెట్టుకొంటున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలమైన ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవటానికి బిఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, రైతులకిచ్చిన హామీలు, మహిళల భద్రత వంటి కీలక అంశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా వైఫలం అయిందన్నారు. ఇకనైనా ప్రతిపక్ష పార్టీల నాయకులను టార్గెట్ చేయటం మానివేసి ఇచ్చిన హామీలను నెరవేర్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు.

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించిన గిరిబాబు..



ప్రజాపక్షం/జూలూరుపాడు: అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరామవధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈసారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు. గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.

## లారీ ఢీకొని యువకుడు మృతి



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలో శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. మణుగూరు, కొత్తగూడెం ప్రధాన రహదారిపై మల్లెలమడుగు సమీపంలోని మల్లికార్జున స్వామి ఆలయం ఎదుట ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. కరకగూడెం నుండి మోరంపల్లిబంజర్‌కు వెళ్తున్న ట్రాక్టర్‌ను, మణుగూరు వైపు నుండి కొత్తగూడెం దిశగా వెళ్తున్న ఏపీ 24 టీబీ 1318 నంబర్ గల లారీ వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌పై ప్రయాణిస్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. మృతి చెందిన యువకుడు మోరంపల్లిబంజర్‌కు చెందిన బొజ్జా హేమంత్‌గా గుర్తించారు. ఈఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు. ప్రమాదానికి గురైన వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి, హేమంత్ తండ్రి బొజ్జయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించగా, రహదారి భద్రతపై మరింత జాగ్రత్తలు అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు పునఃసమీక్ష చేయాలి

### - ఏఐఎస్ఎఫ్ డిమాండ్




**ప్రజాపక్షం/ కొత్తగూడెం:** ఫీజు బకాయిల విషయంలో విద్యార్థుల నుండి వసూలు చేసి, తర్వాత ప్రభుత్వం చెల్లించాలని సూచించిన తెలంగాణ హైకోర్టు తీర్పు సరైనది కాదని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్)విమర్శించింది. ఈ తీర్పు పేద విద్యార్థుల చదువులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని, వెంటనే పునఃసమీక్ష చేయాలని డిమాండ్ చేసింది. జిల్లా కేంద్రంలో ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు చేస్తామని హామీ ఇవ్వడంతోనే ప్రైవేటు కళాశాలలు విద్యార్థులను చేర్చుకున్నాయని తెలిపారు. అలాంటిది ప్రభుత్వమే బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుండగా, విద్యార్థులపై భారాన్ని మోపడం అన్యాయమని అన్నారు. రాష్ట్రంలో సుమారు 14లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని, తాజా తీర్పుతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఫీజు బకాయిల పేరుతో ప్రైవేటు కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నాయని, గతంలో ఇలాంటి ఒత్తిళ్లతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను విడుదల చేసి సమస్యను పరిష్కరించాలని, హైకోర్టు తీర్పును పునఃసమీక్షించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈకార్యక్రమంలో మాణిక్యాల వినయ్, సంజయ్ కీర్తన, మై సంజన, మానస, స్వప్న, స్పందన, కవిత, సోనీ, ఉదయ్, రాజేష్, మహేష్, పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు పేద విద్యార్థుల చదువులకు తీవ్ర నష్టం..

### - ప్రభుత్వ హామీలతోనే కళాశాలల్లో విద్యార్థులను చేర్చుకున్నారు
### - ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు
### - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గుగులోతు వంశీ



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూలు చేసుకుని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలన్న తీర్పు సరైనది కాదని ఇది విద్యార్థుల చదువుల అభివృద్ధికై కొడలి పెట్టారని హైకోర్టు తీర్పును పున సమస్కరణ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు వంశీ కోరారు. ప్రైవేట్ కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారని అలాంటిది ప్రైవేట్ యజమానియాలను బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుండి వసూలు చేసుకోండి అనే తీర్పు సరైంది కాదని. ఇది అణగారిన వర్గాల నుండి ఇప్పుడు ఉన్నంత విద్యలోకి వస్తున్న ప్రధానంగా ఈ ఫీజులు పొందేవారు పేద విద్యార్థుల్లో వారిలో రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారని వారిని తీర్పు వలన మరింత వేధింపులకు గురవుతున్నారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గుగులోతు వంశీ పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రవేట్ యాజమాన్యాలు బకాయిలు రావడం లేదని పేద విద్యార్థులు సర్టిఫికెట్ ఇవ్వకుండా వేధింపులు గురి చేస్తున్నారని దీనివల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేసే సమస్య పరిష్కారం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పును పునసమీక్ష చేసి ప్రభుత్వానికి తక్షణమే పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల కోసం ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే వైద్యులకు గుర్తింపు

### - ప్రగతి ప్రణాళికలో పాతర్లపాడు లో మెగా వైద్య శిబిరం
### - వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ రమేష్



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే వైద్యులకు మంచి గుర్తింపు వస్తుందని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పాతర్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని పాతర్లపాడు గ్రామ సర్పంచ్ జడల సూక్ష్మ రమేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పాతర్లపాడు ప్రాథమిక ఆరోగ్య పరిధిలో ఉన్న గ్రామాల్లోని ప్రజలు వైద్య శిబిరానికి భారీ సంఖ్యలో హాజరయ్యారు. వై ద్యశిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా రక్తపోటు, షుగర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, చిన్నారుల వైద్య పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక వైద్య సలహాలు అందించడంతో పాటు అవసరమైన ఔషధాలను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్య సమస్యలను బట్టి డాక్టర్ అవినాష్ నేతృత్వంలో వైద్య శిబిరంలో పాల్గొన్న వివిధ వ్యాధుల వైద్య నిపుణులు ప్రజలకు ఎంతో నాణ్యమైన వైద్య సేవలు అందించడంతోపాటు సలహాలు సూచనలు సూచనలు చేశారు. వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి రామారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ వ్యక్తిగత శుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచనలు చేశారు. ప్రైవేటు ఆసుపత్రులలో వేల రూపాయల ఖర్చు చేసి అప్పుల పాలు కావద్దని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించబడుతున్నాయని ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రులలోనే వైద్య సేవలు పొందాలని ఆయన సూచించారు. గర్భిణీ స్త్రీలను ముందుగానే గుర్తించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సాధారణ డెలివరీలకు వారికి సూచనలు సలహాలు చేస్తూ ప్రభుత్వాసుపత్రులలో సాధారణంగా ప్రసవాలు అయ్యే విధంగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గుంతేటి కనకలక్ష్మి పి హెచ్ ఎన్. నిర్మల జ్యోతి, బి రామయ్య, డాక్టర్ భవాని, కే.శర్మ, బి.గౌతమ్, పివిపి కుమారి హెచ్ ఎస్ 1, ఆర్ సీత ఎం పి హెచ్1, విజయలక్ష్మి, ఎంపీహెచ్ఏ (ఎఫ్,) బి ప్రశాంతి, ఎమ్మెల్ హెచ్ పి ఎస్ జే నాగవేణి, సిహెచ్ మానస, సిహెచ్ సంధ్య, ఆశా వర్కర్లు ఎన్ పద్మ, మంజుల, ఆర్ జ్యోతి, జయమ్మ, శ్రీదేవి, ఆశలు అందరూ, మరియు గ్రామ పెద్దలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నాగేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రామ సాయం వెంకట్ రెడ్డి, చీకటి శ్రీను, నేలమర్రి నాగేందర్, నేలమర్రి రాములు, పాల్గొన్నారు.

## సారూ... అధ్యక్షుడి నియామకమెన్నడో..!

### -మండల అధ్యక్షుని కోసం కార్యకర్తలు ఎదురుచూపు
### -దృష్టిసారించని అధిష్టానం

**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** కాంగ్రెస్ పార్టీ రఘునాథపాలెం మండల అధ్యక్షున్ని ఎప్పుడు నియమిస్తారు సారూ అంటూ కార్యకర్తలు అధిష్టానాన్ని కోరుతున్నారు. గత ఆరేండ్లుగా మండల అధ్యక్షుని పదవి ఖాళీగా ఉంది. చిమ్మపుడి గ్రామానికి చెందిన కోటేరు వెంకటరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ఉంటూ 2020లో మృతిచెందారు. ఆ తర్వాత ఇప్పటి వరకు జిల్లా అధిష్టానం పార్టీ మండల అధ్యక్షున్ని నియమించ లేదు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఖమ్మం నగర అధ్యక్షునిగా ఉన్న మహ్మద్ జావిద్ రఘునాథపాలెం మండల బాధ్యతలు కూడా నిర్వర్తించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అయినా పార్టీకి మండల అధ్యక్షున్ని నియమిస్తారనుకున్న నాయకులకు, కార్యకర్తలకు నిరాశే ఎదురైంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండలంపై దృష్టిసారించి మండల అడహక్ కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ అది పూర్తి స్థాయిలో ఫలితం చూపలేదు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు సంస్థాగతంగా కమిటీలను పార్టీ అన్ని ప్రాంతాల్లో నియమించినప్పటికీ రఘునాథపాలెం మండలంలో మాత్రం మండల కమిటీని ఇప్పటి వరకు నియమించకపోవడంతో కార్యకర్తలు, నాయకుల్లో అసంతృప్తి నెలకొంది. మండల కమిటీ లేకపోవడంతో పార్టీ కార్యకలాపాలకు సంబంధించి కార్యకర్తలకు సమాచారం అందించే నాథుడే కరువయ్యాడు. గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి ఎటువంటి చర్యలు లేకపోవడంతో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీలో నిస్తేజం నెలకొంది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి ప్రచారం చేయడంలోనూ నాయకత్వ లేమితో ఇబ్బందులు పడుతున్నారు. మంత్రుల పర్యటన సమయంలో కొంత మందికే సమాచారం అందుతుందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పలు గ్రామాల్లో నాయకుల మధ్య సమన్వయ లోపంతో కొన్ని పంచాయతీల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. ఇప్పటికైనా అధిష్టానం దృష్టిసారించి పూర్తి స్థాయిలో మండల కమిటీని ఏర్పాటు చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు.

**రాష్ట్ర నాయకత్వానికి మండల కమిటీ ప్రతిపాదన :**

కాంగ్రెస్ పార్టీ రఘునాథపాలెం మండల కమిటీ నియామకానికి సంబంధించి జిల్లా కమిటీ రాష్ట్ర నాయకత్వానికి పలువురి పేర్లతో ప్రతిపాదనలు పంపించినట్లు సమాచారం. మండల అధ్యక్షుని నియామకానికి సంబంధించి వాంకుడోత్ దీప్లా నాయక్, కొంటెముక్కుల నాగేశ్వరరావు, యండపల్లి సత్యం, దారవత్ రామ్మూర్తి, కిలారు వెంకటరమణ, దేవ్‌సింగ్‌ను మొదట దఫా ప్రతిపాదించారు. ఆ తర్వాత వీరితో పాటు మరో ఇద్దరు బండి వెంకన్న, రాము పేర్లను రాష్ట్ర నాయకత్వానికి పంపించారు. గిరిజనులు అధికంగా ఉన్న ఈ మండలంలో గిరిజన నాయకున్ని మండల అధ్యక్షున్ని చేయాలన్న వాదన వినిపిస్తుంది. వీరిలో ఎవరిని అధిష్టానం మండల అధ్యక్షునిగా నియమిస్తుందో వేచి చూడాలి మరీ.

## పీహెచ్సీ పనులను శర వేగంగా పూర్తి చేయాలి

### - మెరుగైన వైద్య సేవలందించేందుకు చర్యలు
### - జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతుల పనులను శర వేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ ఆదేశించారు. మండలం లోని చెరువుమాధారం, నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్స్ ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత చెరువుమాదారం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి ప్రారంభం కు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. హస్పిటల్ వరకు సీసీ రోడ్డు ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హస్పిటల్ లో పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. హస్పిటల్ చుట్టూ ప్రహరీ నిర్మాణం ను చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కె.రాజశేఖర్ గౌడ్, తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, పీఆర్ ఏఈ ప్రసాద్, వైద్యాధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్ కె.రాజేష్, డాక్టర్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆర్టిజన్‌ల ధర్నా

### - పలు యూనియన్‌ల మద్దతు





**ప్రజాపక్షం/పాల్వంచ :** తమ న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోవటం లేదని ఆర్టిజన్‌లను దీనితో సమ్మెబాట పట్టారు. శనివారం కేటిపిఎస్ అంబేద్కర్ సెంటర్‌లో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి (జాక్) ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. కార్మిక సంఘాలతో పాటుగా అఖిలపక్ష నేతలు ధర్నాలో పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సిపిఐ, సిపిఎం, ఇతర వామపక్షాలు బిజేపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**సమస్యలు పరిష్కరించాలి మేయర్ :** ఎన్నో ఎండ్లుగా చాలీచాలని వేతనాలతో కాలం వెళ్ళదీస్తున్న కార్మిక కుటుంబాలపై రాష్ట్ర ప్రభుత్వం కనికరం చూపి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్ డిమాండ్ చేశారు. కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో ఆర్టిజన్‌ల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడినట్లు గుర్తు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా కార్మికుల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర నాయకులు రావుల మురళి, సిపిఐ పట్టణ కార్యదర్శి, 40వ, డివిజన్ కార్పోరేటర్ అడుసుమిల్లి సాయిబాబ, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, బిజేపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రబాకర్‌రెడ్డి, సిపిఎం నాయకులు దొడ్డా రవికుమార్, పట్టణ కార్యదర్శి తులసీరామ్, సత్య, నిరంజన్, యాఖూబ్, ఖురేషి, నాయకులు శనగారపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకటరావు, నిమ్మల రాంబాబు, ఆర్టిజన్ నాయకులు శంకర్, రాములు,క్రిష్ణ పాల్గొన్నారు.

**పోరాటాన్ని ఉధృతం చేస్తాం :** అర్టిజన్‌ల న్యాయమైన సమస్యలను పరిష్కరింకుంటే తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని కార్మిక సంఘాల జేఏసి నాయకులు స్పష్టం చేశారు. ధర్నాను ఉద్దేశించి నాయకులు మాట్లాడారు.ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన పోరాటానికి పార్టీలకు అతీతంగా తమకు మద్దతను ప్రకటించాలని కోరారు. ఆర్టిజన్‌ల బతుకు పోరాటానికి మేము చేస్తున్న పోరాటం సంకేతంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌వికెఎస్, 1635, 1104, 327, సిఐటియు, ఏఐటియుసి, బిఎంఎస్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంపై ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన మనబోతుల పాడు గ్రామ పంచాయితీ పరిధిలోని ఎంపీపీ ఎస్ పాఠశాలను ఎంపీడీవో ముత్యాలరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని, మెనూను పరిశీలించి, నిబంధనల ప్రకారం తప్పకుండా మెనూ పాటించాలని హెడ్‌మాస్టర్‌కు సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా నాణ్యతతో భోజనం అందించాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. అనంతరం గ్రామ పంచాయితీ పరిధిలో ఉపాధి హామీ పనులపై గ్రామస్తులు, కూలీలతో సమావేశమై వర్కింగ్ మెట్ల ఎంపికపై చర్చించారు. కూలీలకు పారదర్శకంగా అవకాశాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పోడియం పవన్ కుమార్, ఉపాధి హామీ ఏపీఓ సీతారామయ్య, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, నాగేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండా చరణ్

**ప్రజాపక్షం/భద్రాచలం:** భద్రాచలం పట్టణంలోని బీఎస్పీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా కమిటీలో పలు కీలక నియామకాలు చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండా చరణ్‌ను నియమించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ జోన్ ఇంచార్జ్ తాండ్ర వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ 14న వరంగల్‌లో జరిగే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కొల్లపూడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీలో పలు నియామకాలు చేపట్టారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా పాక వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కొండా చరణ్, కోశాధికారిగా గుగులోత్ సరోజా, ఈసీ సభ్యుడిగా బొమ్మెర రాంబాబు నియమితులయ్యారు. ఈకార్యక్రమంలో జక్కా వెంకట్, చెన్నం మోహన్, ఎస్కె జహీరుద్దీన్ బాష, మైనం ఉమామహేశ్వరరావు, కొండా ప్రమోద్, పాయల మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి ఖండన

### -బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండిపాటు



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు(కేసీఆర్)క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు అన్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో పాలన సాగిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని గూండాల రాజ్యంగా మార్చిందని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్ష నేత కార్యాలయంపైనే దాడులు జరుగుతుంటే శాంతిభద్రతల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇబ్రహీంపట్నం, కేతనపల్లి మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ విజయం జీర్ణించుకోలేక ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ దాడులకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదని స్పష్టం చేశారు. ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉన్నారని, త్వరలోనే గుణపాఠం చెప్పే రోజులు వస్తాయని హెచ్చరించారు. ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ అరాచకాలను ఎదుర్కొంటామని పేర్కొన్నారు.

## పొంగులేటి చొరవతో ఎస్ఆర్ఎస్‌పి కాలువ పనులకు శ్రీకారం



**ప్రజాపక్షం/కూసుమంచి:** ఎన్నో సంవత్సరాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఎట్టకేలకు ఊరట లభించింది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ఎస్ఆర్‌పిఎస్ పేజ్ 2లో 29ఆర్/7ఆర్/2ఆర్ కాలువ పనులు ప్రారంభమయ్యాయి. స్థానిక రైతుల విన్నపంపై మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం కూసుమంచి గురువాయిగూడెం ఎక్స్‌రోడ్డు వద్ద పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ కాలువ పూర్తయితే కూసుమంచి, గురవాయిగూడెం, పాలేరు, నానుతండ ప్రాంతాలకుఏ సాగునీరు అందనుంది. దీంతో సంవత్సరాలుగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## హోటళ్లపై టాస్క్ ఫోర్స్ దాడులు ఆరు సిలిండర్లు స్వాధీనం

**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** నేలకొండపల్లి మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా గృహావసర సిలిండర్లను వినియోగిస్తున్న హోటళ్లపై టాస్క్ ఫోర్స్ అధికారులు శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆరు గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. మండల కేంద్రం లోని రెండు హోటళ్లలో నిర్వహించిన సోదాల్లో నిబంధనల ఉల్లంఘన స్పష్టంగా కనిపించింది. ప్రభుత్వం వాణిజ్య అవసరాల కోసం నిర్దేశించిన సిలిండర్లను కాదని, చట్టవిరుద్ధంగా గృహావసర సిలిండర్లను వాడుతుండటంతో అధికారులు వాటిని సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న ఆరు సిలిండర్లను తదుపరి చర్యల కోసం స్థానిక పోలీసులకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఎస్సై రఘు, సిబ్బంది పాల్గొన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

# ఏప్రిల్ 30 వరకు సాగర్ నీటిని విడుదల చేయండి

## -అధికారులకు సిపిఐ వినతి



**ప్రజాపక్షం/ఖమ్మం :** నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో ఏప్రిల్ 30 వరకు సాగర్ నీటిని విడుదల చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు నేతృత్వంలో నాగార్జున సాగర్ చీఫ్ ఇంజనీర్ మంగళ పూడి వెంకటేశ్వర్లుకు శనివారం ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు ఎడమ కాలువ పరిధిలో సుమారు రెండున్నర లక్షల ఎకరాలు సాగవుతుందని ఆయన తెలిపారు. రెండవ పంటగా సాగు చేసిన వరి, మొక్కజొన్న, మిర్చితో పాటు ఇతర పంటలకు ఈనెలాఖరు వరకు సాగునీరు అవసరం ఉందన్నారు. వారబంధి లేదా నీటి విడుదల పరిమాణాన్ని తగ్గిస్తే చివరి ఆయకట్టుకు నీరందక రైతులు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఏప్రిల్ చివరి వరకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయాలని కోరారు. దీనికి సిఈ స్పందిస్తూ నీటి అవసరాలు ఉన్న మాట వాస్తవమేనని ఉన్నతాధికారులతో మాట్లాడి ఈనెలాఖరు వరకు సాగునీటిని అందించే ప్రయత్నం చేస్తామని, పంటలను కాపాడతామని ఆయన తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, రైతు సంఘం నాయకులు నంబూరి శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

**ప్రజాపక్షం/వైరా:** భారత రాష్ట్ర సమితి అధ్యక్షుల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రేస్ రౌడీ మూకలు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వైరా బిఆర్ఎస్‌నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రజాపాలన ముసుగులో నడుస్తున్న గూండా రాజ్యం ఇది. గజ్వేల్ కెసిఆర్ క్యాంపు ఆఫీసులో రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టి ఆఫీస్ మీద దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేసిన కాంగ్రేస్ అల్లరి మూకలపై వెంటనే కేసులు నమోదు చేయాలి. క్యాంపు కార్యాలయం అంటే అది ప్రభుత్వ ఆస్తి. ప్రభుత్వ ఆస్తులపై అధికార పార్టీ నేతలు దాడులు ఏయడం అరాచక పాలనకు అద్దం పడుతుంది. పోలీసులు దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని బిఆర్ఎస్ మండల నాయకుడు బాణాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు అప్పం సురేష్, కౌన్సిలర్లు కట్టా స్వరూపరాణి, మాదినేని సునీత, తిరుపతి శివకుమారి, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, చిలకా చిన్న కోటయ్య, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నాయకులు పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కామినేని శ్రీనివాస రావు, మాదినేని దుర్గాప్రసాద్, మహిళా నాయకురాలు సక్కుబాయి, మాదినేని నాగరాణి, ఏదునూరి శ్రీనివాసరావు,మ ద్దెల రవి, నూకల వాసు, నూకల ప్రసాద్, మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లి కిరణ్‌కుమార్, వజినేపల్లి చక్రవర్తి, కారుకొండ బోస్, గుజ్జర్లపూడి దేవరాజ్, పారుపల్లి నాగం, గుగులోత్ శివ, ఆదూరి ప్రేమ్‌కుమార్, మెండెం కృష్ణంరాజు, కోసూరి రామకృష్ణ, అయినాల కనకరత్నం, మాదినేని లక్ష్మ ణ్, సత్యనారాయణ, రేచర్ల సైదులు, పుప్పాల అనంతరామయ్య, మాదినేని సత్యనారాయణ, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్, వేముల రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలి





**ప్రజాపక్షం/బోనకల్ :** ప్రతిఒక్కరూ ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని శ్రీరక్ష హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఆయన చేస్తున్న శ్రీరక్ష ఆరోగ్య యాత్రలో భాగంగా శనివారం మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో ప్లేకార్డుల ప్రదర్శనతో ఆరోగ్య యాత్ర చేశారు. బిపి, షుగర్, గ్యాస్ట్రో, లివర్, క్యాన్సర్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరూ ప్రతి మూడు నెలల నుంచి ఆరు నెల ల మధ్యకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారి పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకుందామన్నారు. ఆరోగ్య యాత్రకు సహకరించిన సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు, పాలకవర్గ సభ్యులకు, గ్రామ పెద్దలకు డాక్టర్ జివి శాలువాలు కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండి సైదమ్మ, మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, పారా కోటేశ్వరరావు, బండి పుల్లయ్య, గద్దల వెంకటేశ్వర్లు, శ్రీ రక్షా వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైన్ ఆక్రమించిన వారికి నోటీసులు జారీ










**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో డ్రైనేజీ ఆక్రమణపై ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురించడం జరిగింది. డ్రైనేజీ దాటి రోడ్లు ఆక్రమించుకొని పెద్ద పెద్ద షెడ్లు నిర్మించారు. అలాంటి వాటివలన ప్రమాదాల జరుగుతున్నాయి. ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆ శీర్షికలో పేర్కొనడం జరిగింది. ఆ కథనానికి స్పందించిన వైరా మున్సిపల్ కమీషనర్ గురులింగం, టౌన్ ప్లానింగ్ అధికారి ఇటుకల భాస్కర్ శనివారం వైరాలో రోడ్ల ప్రక్కన డ్రైన్ ఆక్రమించి షెడ్లు నిర్మించిన వారికి నోటీసులు జారీ చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు డ్రైన్ దాటి ఎలాంటి షెడ్స్, డబ్బాలు, వ్యాపార ప్రకటనల బోర్డ్స్ ఉండరాదు. అలా ఉంటే తక్షణం వాటిని తొలగించుకోవాలి, లేనియెడల అలాంటి వాటిని మున్సిపల్ సిబ్బంది తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలని కమీషనర్ గురులింగం తెలిపారు.

# 28వ వార్డులో నూతన స్తంభం ఏర్పాటు

## - నిరంత శ్రామికుడి పేరుకి వన్నెతెచ్చిన కౌన్సిలర్



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని 28వ వార్డులో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలర్ దండి రంగారావు కృషితో నూతన స్తంభం శనివారం ఏర్పాటయ్యింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎండాకాలంలో లోఓల్టేజీ సమస్యతో పాటు విద్యుత్ సరఫర ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చేపించినట్లు తెలిపారు. కాగా ఎర్రటి ఎండలోనూ విద్యుత్ సిబ్బందితో కలిసి స్తంభాన్ని నిలబెట్టించడంలో చొరవ చూపించారు. తనకున్న నిరంతర శ్రామికుడి పేరుకి మరింత వన్నె తీసుకువచ్చారంటూ వార్డు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వార్డు నాయకులు రజబెల్లి, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇంటికై కృషి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా కృషి చేస్తానని కౌన్సిలర్ ప్రసాద్ అన్నారు. శనివారం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని 5వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దక్షతతో వచ్చిన ఈ పదవిని వార్డు అభివృద్ధి కోసం వెచ్చిస్తానన్నారు. అలాగే ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ వార్డు అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని అన్నారు. తన హయంలో మొదటి ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఎల్లవేళలో అండగా ఉంటానని, నేరుగా నన్ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ కిషోర్, బానోత్ హరి, కొండల్, లాల్‌సింగ్, శ్రీను, రవి, శేఖర్, వెంకన్న, వినయ్, షాహిన్, రఫీ, నరసింహారావు, నరేందర్, సర్పంచ్ పాప, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దాడిని ఖండించిన మాజీ మంత్రి పువ్వాడ

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** గజ్వేల్‌లో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వంలోని పార్టీ నేతలు రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం దాడులు చేయడం సరికాదన్నారు. ఈ తరహా దాడులు, విధ్వంసాలతో ప్రజలను, ప్రతిపక్ష పార్టీలను భయభ్రాంతులకు గురి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందన్నారు. భయపెట్టి దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆరోపించారు.

# కెసిఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి అప్రజాస్వామికం

**ప్రజాపక్షం/చింతకాని :** గజ్వేల్ ఎమ్మెల్యే , ప్రతిపక్షనేత మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడి అప్రజాస్వామిక మని బారాస జిల్లా నాయకులు రైతు సమన్వయసమితి మాజా జిల్లా నాయకులు మంకెన రమేష్ శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడుతు జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తహసీల్దార్‌ను కలిసి కాంగ్రెస్ నేతలు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన వినయేందర్‌రెడ్డిని కార్యాలయంలో ఏదులాపురంమున్సిపాలిటీ నాయకులు శనివారం మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలను అందజేసి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందుకూరి వెంకటనారాయణ, సంఘాని వెంకటేష్, 13వ వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి ఉద్యోగం సంపాదించాడు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ ఏడో వార్డు బ్రాహ్మణపల్లికి చెందిన కొండపల్లి గపి పట్టుదలతో చదివాడు అనుకున్నది సాధించాడు అనే విధంగా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాడు. బ్రాహ్మణపల్లికి చెందిన కొండపల్లి గోపి కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన భెల్(భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్)లో టెక్నీషియన్ సి విభాగంలో ఉద్యోగం సాధించి తన కన్న తల్లి కలలను సాకారం చేశారు. గోపి నిరుపేద కుటుంబంలో పుట్టిన గోపి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ కుటుంబ పాలనల్లో తల్లికి తోడుగా ఉంటూ తన ప్రయాణాన్ని ముందు కొనసాగే విధంగా రాత్రి అనక పగలెనక కష్టపడి చదివి తన తల్లి కన్న కలలను నెరవేర్చి తన కాళ్ల మీద తానే నిలబడే విధంగా కేంద్ర ప్రభుత్వ సంస్థలోఉద్యోగం సాధించాడు. గోపి గత ఏడాది డిసెంబర్‌లో నిర్వహించిన పరీక్షల్లో జాతీయ స్థాయిలో మెరిట్ లిస్టులో అగ్రస్థానంలో నిలిచి అందరిని ఆశ్చర్యపరిచారు. పట్టణ కాంగ్రెస్ నాయకుడు రేచర్ల వెంకటేష్ బావమరిది అయిన గోపి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం పట్ల వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డు కౌన్సిలర్ ఫణితి సైదులు ఉషా దంపతులు, రేచర్ల శ్రీకాంత్ మాలికా దంపతులు, సమీర్‌తో పాటు పలువురు గోపిని అభినందించారు.

# క్యాంపు కార్యాలయంపై దాడి పిరికిపంద చర్య

**-మాజీ ఎంఎల్ఏ చంద్రావతి**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ శాసనసభ్యులు కె. చంద్రశేఖర్‌రావు క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడి పిరికిపంద చర్య అని మాజీ శాసన సభ్యురాలు బానోత్ చంద్రావతి ఆరోపించారు. కాంగ్రెస్ పాలనపై వస్తున్న ప్రజా వ్యతిరేకతను కప్పి పుచ్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఇటువంటి దాడులను ప్రోత్సహిస్తుందని ఆమె శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. అనేక ఏళ్ల పాటు కోట్లాడి శాంతియుతంగా తెలంగాణను సాధించిన వ్యక్తికి కాంగ్రెస్ ఇచ్చే మర్యాద ఇదేనా అని ఆమె ప్రశ్నించారు. క్యాంపు కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ఫోటో లేదన్నది కేవలం సాకు మాత్రమేనని గతంలో కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విపక్ష నేతలు చాలా మంది ముఖ్యమంత్రి ఫోటో పెట్టలేదని ఇప్పుడు ప్రధాన మంత్రి ఫోటోను విపక్ష ప్రజాప్రతినిధులందరూ తమ క్యాంపు కార్యాలయాల్లో పెడుతున్నారా అని చంద్రావతి ప్రశ్నించారు. గౌరవం అనేది తమ చర్యల ద్వారా లభిస్తుంది తప్ప ఇటువంటి దౌర్జన్యాల ద్వారా కాదన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే తీవ్ర అసంతృప్తి రగిలిందని ఒక్కొక్కరుగా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారని దాని నుంచి బయట పడేందుకు ప్రజల ఆలోచనను పక్కదారి పట్టించేందుకు ఇటువంటి ప్రేరేపిత ఘటనలకు కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నారని ఆమె తెలిపారు. క్యాంపు కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని చంద్రావతి హెచ్చరించారు. దాడులు చేయడం కాకుండా ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి సారించాలని ఆమె సూచించారు.



# మల్లు వారి రిసెప్షన్ వేడుకకు సర్వం సిద్ధం

**-ముస్తాబైన వేదిక**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, నందిని ల తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య, సాక్షిల వివాహ రిసెప్షన్ వేడుకకు సర్వం సిద్ధమైంది. ఆదివారం ఖమ్మంలోని వైఎస్ఆర్ కాలనీ సమీపంలో గల గ్రీన్‌హిల్స్ నందు ఉదయం 10 గంటలకు ఈ వేడుక ప్రారంభం కానుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పార్టీ శ్రేణులు, అభిమానులు, మధిర నియోజక వర్గ ప్రజల కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఈ వేడుకను ఏర్పాటు చేశారు. ఈ వేడుకను కన్నుల పండుగగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. సుమారు లక్ష మంది ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని అంచనా వేస్తున్నారు. వివాహం మార్చి ఐదున హైదరాబాద్‌లో జరగగా రిసెప్షన్ వేడుకను సరిగ్గా మాసం రోజుల తర్వాత ఖమ్మంలో నిర్వహిస్తున్నారు. శాసనసభ సమావేశాలు, బడ్జెట్, ఇతరత్రా పనుల నేపథ్యంలో రిసెప్షన్ వేడుక వాయిదా పడినట్లు మల్లు కుటుంబ సన్నిహితులు తెలిపారు.





# ఘనంగా ఎస్‌బిఐటి కళాశాల వార్షికోత్సవం





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసాచార్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే దేనినైనా సాధించవచ్చునన్నారు. విద్యార్థులు తెల్లవారుజామునే నిద్ర లేచి ప్రణాళిక ప్రకారం విద్యనభ్యసించాలన్నారు. అధ్యాపకులు బోధించే పాఠాలు ఎంత ముఖ్యమో సమాజంలో జరిగే సంఘటనలు కూడా విద్యార్థి ఎదుగుదలకు అంత ముఖ్యమన్నారు. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ మహా నగరాల కళాశాలకు దీటుగా ఎస్‌బిఐటి కళాశాల విద్యబోధనను అందిస్తుందన్నారు. గత మూడేళ్లుగా నూటికి నూరు శాతం విద్యార్థులకు ప్లేస్‌మెంట్ కల్పిస్తుందని తెలిపారు. తమ కళాశాలకు అటానమస్ హోదా లభించిందన్నారు. విద్యార్థులకు అవసరమైన శిక్షణకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఐబిఎం, ఐసిటిసి, క్యాబ్ జెమిని, వర్ట్యుషా వంటి కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని పలు విభాగాలకు సంబంధించి శిక్షణ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులకు ప్లేస్‌మెంట్లు అందించేందుకు తమ కళాశాలలో ప్రత్యేకమైన టిపివో విభాగాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ అందిస్తున్నామన్నారు. ఎస్‌బిఐటి కళాశాల కీర్తిని మరింత ఇనుమడింపజేసేలా విద్యార్థులు నడుచుకోవాలని వైస్ ఛైర్మన్ శ్రీచైతన్య తెలిపారు. ఎస్‌బిఐటి అందిస్తున్న శిక్షణ వల్ల విద్యార్థులు పలు ఐటి కంపెనీలలో ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు ఆటపాటలతో సందడిగా, ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, హెచ్‌వోడిలు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి జీతంలో సేవా స్ఫూర్తి...

**-వృద్ధాశ్రమానికి సోలార్ వెలుగు అందించిన తాళ్లూరి ట్రస్టు**

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండలం ఇరవెండికి చెందిన తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు మరోసారి తన ఔదార్యాన్ని చాటుకుంది. భద్రాచలంలోని సరోజిని వృద్ధాశ్రమానికి రూ 5లక్షల వ్యయంతో 10కేవీ సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటికే ట్రస్టు ఆధ్వర్యంలో ఆశ్రమ భవనం నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా, తాజాగా సోలార్ విద్యుత్ ఏర్పాటు ద్వారా మరోసారి తన సేవాభావాన్ని ప్రదర్శించింది. ట్రస్టు ఛైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య మనవడు, ప్రవాస భారతీయుడు, తాజా మాజీ అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్, నీలిమ దంపతుల కుమారుడు సాయి పంచాక్షర్ తన మొదటి నెల వేతనం నుండి రూ 5లక్షలతో ఈ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయించడం విశేషం. ఈకార్యక్రమంలో ట్రస్టు ఛైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య, తానా మాజీ అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్, నీలిమ దంపతులు, ట్రస్టు ఛైర్మన్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, అడుసుమిల్లి జగదీశ్, పల్లంటి దేశప్ప, మోతుకూరి వీరయ్య, బొడ్డపాటి రామారావు, చావా లక్ష్మీనారాయణ, జలగం చంద్రశేఖర్, ఆశ్రమ నిర్వాహకులు సరోజిని తదితరులు పాల్గొన్నారు.



# పంచాయితీ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/కారేపల్లి:** భాగ్యనగర్ తండాకు చెం దిన పంచాయితీ కార్మికుడు దసనియా రాంసింగ్ ఇటీవల హఠాత్తుగా మృతి చెందగా, ఆయన కుటుంబానికి తోటి కార్మికులు అండగా నిలిచారు. దశదిన కార్యక్రమం సందర్భంగా అంద రూ కలిసి మేమంతా ఒక్కటే అనే భావంతో మనవత్వాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా రాంసి ంగ్ కుటుంబానికి రూ 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎవరికి ఆపద వచ్చినా ఒకరికి ఒకరం తోడుగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బానోత్ హీరాలాల్, పంచాయితీ కార్యదర్శి అనిల్ కుమార్, వార్డు సభ్యుడు గాంధీ, పంచాయితీ సిబ్బంది నంద, హేంచ ంద్, రాందాస్, రమేష్, గణేష్, రాధ, అఖిల్, కుటుంబ సభ్యులు వీరన్న, చరణ్, పాల్గొన్నారు.

# మనసును కలిచివేసిన విషాదం

**-బొజ్జ హేమంత్‌కు కన్నీటి నివాళులు**

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండలం మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీకి చెందిన యువకుడు బొజ్జ హేమంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన గ్రామాన్ని విషాదంలో ముంచేసింది. తన కుటుంబానికి ఆధారంగా ఉన్న హేమంత్ ఆకస్మిక మృతి అందరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈవిషాద వార్త తెలుసుకున్న మాజీ జెడ్‌పిటిసి దంపతులు కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి హేమంత్ నివాసానికి చేరుకుని భౌతిక దేహానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు. కుటుంబ ఎదుర్కొంటున్న కష్టాన్ని గుర్తించి, మానవీయ దృక్పథంతో దహన సంస్కారాల కోసం రూ 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ దుఃఖాన్ని మాటల్లో చెప్పలేం..కుటుంబానికి మావంతు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కైపు నాగేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ పొక్కుల రవి, మేడం లక్ష్మీ నారాయణరెడ్డి, మూల బాలిరెడ్డి, కోరుకుంట్ల చిన్నప్పరెడ్డి, చేతుల పెద్ద వీర్రాజు, గంగుల చంద్రశేఖర్‌రెడ్డి, శనగ అప్పారావు, తదితర గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పాల్గొని కన్నీటి నివాళులు అర్పించారు.



# వీరవెల్లి నాగేశ్వరరావుకు ఘన నివాళులు



**ప్రజాపక్షం/కూసుమంచి:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వీరవెల్లి నాగేశ్వరరావు సంస్మరణ సభ శనివారం కూసుమంచి గ్రామంలో వారి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ పార్టీకి ఆయన మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఈ సభలో కొండబాల కరుణాకర్ పలువురు నాయకులు పాల్గొని తమ అనుబంధాన్ని స్మరించుకున్నారు. సభకు మందపల్లి కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా పలురువు హాజరయ్యారు. వీరవెల్లి నాగేశ్వరరావు పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను నాయకులు కొనియాడుతూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, కేతినేని హరీష్, మండల పార్టీ అధ్యక్షులు మందపల్లి కోటేశ్వరరావు, నాగార్జున శ్రీనివాస్, నల్లమోతు సత్యనారాయణ, తుళ్లూరు భాస్కర్‌రావు, అడపా శివ, నల్లగాటి రామనాథం, ఇంటూరి నాగరాజు, మహిళా నాయకురాలు మల్లీడి భాగ్యమ్మ, బండి వేణుగోపాల్, ఉదయ్, గోవిందు యల్లయ్య, పిట్టయ్య, వేముల శ్రీను, గాదరి మస్తాన్, గాదరి బాబు, జలంగి నాగేశ్వరరావు, వల్లపిన్ని మోహన్‌రావు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ డ్రైయిన్స్ ను పరిశీలించిన డీఈఈ

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** స్థానిక మేజర్ పంచాయతీలో పంచాయతీరాజ్ డీఈఈ టి.వంశీ సైడ్ డ్రైయిన్స్ లను పరిశీలించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లోని పలు వార్డులలో శనివారం పర్యటించారు. నూతనంగా చేపట్టనున్న సైడ్ డ్రైయిన్స్ ను పరిశీలించారు. ఇంత కు ముందు నిర్మించిన సైడ్ డ్రైయిన్స్ ను తనిఖీ చేశారు. అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మీ, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.